ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 30.05.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. అధిక ఉష్ణోగ్రతల నేపధ్యంలో ఈసారి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉదయ మే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
2. పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.
3. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు ప్రారంభించారు.
4. ప్రపంచాన్ని, జీవితాన్ని మార్చే అత్యంత శక్తిమంతమైన ఆయుధం చదువేనని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

**రేవంత్ రెడ్డి**

అధిక ఉష్ణోగ్రతల నేపధ్యంలో ఈసారి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉదయ మే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జూన్ 2న పేరేడ్ గ్రౌండ్స్ లో జరిగే వేడుకలను ఉదయం 8.30కే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. జాతీయ పతాకావిష్కరణతో పాటు అవతరణ ఉత్సవ కార్యక్రమాలను గంటన్నర వ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా వేడుకలకు హాజరయ్యే అతిథులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

పీఎన్

**పొంగులేటి**

పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని వెల్లడించారు. ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. బంజారాహిల్స్ లో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి ఈరోజు శంకుస్థాపన చేశారు.

పిటిసి, హైదరాబాద్

**మాక్ పార్లమెంట్**

విద్యార్థినుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా పలు జిల్లాలో మాక్ పార్లమెంట్ నిర్వహించారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని స్నేహ సంఘాల ఆధ్వర్యంలో ఈ మాక్ పార్లమెంటును ఏర్పాటు చేశారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ - గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జనగామ , నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం , ఆసిఫాబాద్, మెదక్ జిల్లాలో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

PTC - నిజామాబాద్ పీటీసీ, జనగామ జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్, మెదక్

**తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు**

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు , గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ ఈరోజు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమావేశం అయ్యింది. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈనెల 15న తేదీన జీవో నెంబర్ 679 జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ కమిటీ మొదటిసారి సమావేశమైంది. కమిటీ ఛైర్మన్

డా. కె. కేశవరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విధి విధానాలు , ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి సముచితంగా గౌరవించడమే ప్రభుత్వ లక్ష్యమని కమిటీ చైర్మన్ డా. కె. కేశవరావు తెలిపారు.

పీఎన్

**సుకన్య సమృద్ధి యోజన**

గ్రామీణ ప్రాంతాల్లోని బాలికల విద్య , వివాహానికి తల్లిదండ్రులు ఇబ్బంది పడకుండా కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. పథకంలో భాగంగా సున్నా నుంచి పదేళ్ల లోపు బాలికలకు పోస్టాఫీసు లేదా బ్యాంకులో సుకన్య సమృద్ధి ఖాతాను తెరవచ్చు. సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి ఏటూరునాగారం తపాలా కార్యాలయం పోస్ట్ మాస్టర్ గోపీ కృష్ణ ఆకాశవాణికి వివరించారు.

బైట్: పోస్ట్ మాస్టర్ గోపీ కృష్ణ

PTC, Mulugu

**విద్యా వ్యవస్థ - హరీష్ రావు**

రాష్ట్రంలో 30 డీఈఓ పోస్టులను ఖాళీగా ఉంచి , కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిందని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ. .. పెండింగ్ బిల్లులు , డీఏలు, పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించకుండా ఉపాధ్యాయులను ప్రభుత్వం తీవ్ర ఆర్థిక క్షోభకు గురిచేస్తున్నారన్నారు.

సిద్దిపేట జిల్లా పీటీసీ

**తుమ్మల – వాతావరణ సలహా కార్యక్రమం**

రాష్ట్రంలోని రైతులకు సమయానుకూల వాతావరణ సమాచారం , శాస్త్రీయ వ్యవసాయ సూచనలు అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ... వాతావరణ మార్పులు వ్యవసాయ రంగానికి సవాళ్లుగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఖచ్చితమైన వాతావరణ సమాచారం అందించడం అత్యంత అవసరమని అన్నారు. తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో , డెవలప్‌మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా , ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.

పీఎస్

**సీతక్క**

ప్రపంచాన్ని, జీవితాన్ని మార్చే అత్యంత శక్తిమంతమైన ఆయుధం చదువేనని మహిళా , శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క అన్నారు. కొంగర కలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో మహిళా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన స్నేహ సంఘాల మాక్ పార్లమెంట్, అమ్మకు అక్షరమాల కార్యక్రమం , అంగన్వాడీ యూనిఫార్ముల పంపిణీ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... బాలికలు కార్పొరేటర్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కావాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

పీఎస్

**వాతావరణం**

వచ్చే అయిదు రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మొదటి రోజు గరిష్ట ఉష్ణోగ్రతల్లో ఎలాంటి భారీ మార్పు ఉండదు. ఆ తర్వాత నాలుగు రోజుల్లో క్రమంగా 2 నుంచి 3 °

సెల్సియస్ మేర ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అంచనా వేసింది. రేపు కొమురం భీమ్ ఆసిఫాబాద్ , మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనమకొండ జిల్లాల్లో అక్కడక్కడా వడగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది.

పీఎస్

**కేటీఆర్**

హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ఎస్సీ , ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ చేపట్టిన మహాధర్నాకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు మద్దతు తెలిపారు. ఎన్నికల ముందు చేవెళ్ల , కామారెడ్డి డిక్లరేషన్ల పేరుతో ప్రభుత్వ కాంట్రాక్టులలో ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని నమ్మబలికారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ అధికారం లోకి వచ్చాక 72 శాతం కాదు గదా , 72 పైసలు కూడా ఈ వర్గాలకు ఇవ్వకుండా అడ్డగోలు జీవోలను తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పిటిసి, హైదరాబాద్

**బండారు దత్తాత్రేయ**

తెలంగాణలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని వరి ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. మంచిర్యాల జిల్లా , సిసిసి సింగరేణి గెస్ట్ హౌస్ లో దత్తాత్రేయ రచించిన 'ప్రజల కతే నా ఆత్మకథ ' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ...

సౌండ్ బైట్....బండారు దత్తాత్రేయ, మాజీ గవర్నర్

పీటీసీ మంచిర్యాల

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 1 34 సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి , దూరదర్శన్ మొత్తం నెట్వర్క్ , AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. తిరిగి రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున ప్రసారమవుతుంది.

**NSD**

**రాజ నర్సింహ**

కార్పొరేట్ సామాజిక బాధ్యత CSR నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా , పారదర్శకంగా వినియోగించి సామాజిక అభివృద్ధికి దోహదపడే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి , దామోదర రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.

పిటిసి, సంగారెడ్డి

**పొగాకు ఉత్పత్తుల వినియోగం**

పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని జనగామ జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున రావు అన్నారు.

పీటీసీ, జనగామ జిల్లా